

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## గ్రామ పాలనాధికారి పరీక్షార్థులకు కలెక్టర్ సూచనలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త:**
గ్రామపాలనాధికారుల పరీక్షను ఆదివారం నిర్వహించనున్ననేపథ్యంలో జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ అభ్యర్థులకు శుక్రవారం పలుసూచనలు చేశారు. హాల్‌టికెట్ డౌన్లోడ్ చేసుకుని, అందులో ఉన్న వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉన్నాయా, లేదా అని పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్షాకేంద్రం చిరునామా ను ముందుగానే గుర్తించుకోవాలని, 2పాస్‌పోర్ట్‌సైజు ఫోటోల ు తీసుకురావాలని, వాటిలో ఒకదాన్ని నియంత్రణాధికారి సంతకంచేసి హాల్‌టికెట్‌పై అంటించాలని. మరోఫోటో ను పరీక్షగదిలో పర్యవేక్షకునికి అప్పగించాలని పేర్కొన్నారు. నిషేధిత ఎలక్ట్రానిక్ వస్తువుల ు తీసుకురావద్దని అభ్యర్థులకు సూచించారు. అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ కలర్ బాల్‌పాయింట్ పెన్ మాత్రమే తీసుకురావాలని, జెల్‌పెన్ ఉపయోగిం చవద్దని తెలిపారు. పరీక్షహాలులో నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపట్ల చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్ష హాలులోకి అ నుమతించరని స్పష్టం చేశారు. ఎంప్లాయ్ గుర్తింపుకార్డ్, ఆధారకార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్షరాసే అభ్యర్థులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## చైల్డ్ పోర్న్ చూసినా, వీడియోలు పెట్టినా కఠినచర్యలు

**పరిగి, మే 23, ప్రభాతవార్త:**
చైల్డ్‌పోర్న్ చూసినా, వీడియోలు పెట్టినా కఠినచర్యలు ఉంటాయని, సోషల్ మీడియాలో అప్లోడ్ చేసినా, డౌన్లోడ్ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నారాయణరెడ్డి హెచ్చరిక జారీ చేసినట్లు పరిగి సిఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ చైల్డ్ సెక్సు వల్ అబ్యూస్ ఎక్స ప్లోయిటేటివ్ మెటీరియల్‌ను ట్రేస్‌చేసి, వికారాబాద్ జిల్లా పోలీసు పర్యవేక్షణ అధికారి ఒకనివేదికను అందజేయగా నివేదికలో పరిగి మండలంలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలుడు, తన సెల్‌ఫోన్లో అశ్లీల వెబ్‌సైట్ నుండి మైనర్ బాలిక అశ్లీల వీడియోని డౌన్లోడ్ చేసి, వీడియోని ఇన్స్టాగ్రామ్ అప్లికేషన్‌లో పోస్ట్‌చేశాడు. ఈచర్యను సిఎస్‌బి ద్వారా ఏప్రిల్ 30న పరిగి పోలీసుస్టేషన్‌లో ఐటిఐచట్టం, 2000,2008, పోక్సో చట్టం, 2012ల ప్రకారం బాలురపై కేసు నమోదుచేయడం జరిగింది. ఈవిషయాలపట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలని సూచించారు. మైనర్ అమ్మాయిలకు సంబంధించి ఎలాంటి అసభ్యకరమైన చర్యలకు పాల్పడినా చట్టప్రకారం శిక్షించబడతారని పరిగి సిఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## రాజీవ్ వికాస్ పథకం పకడ్బందీ అమలు

-అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలి
-ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎంపిడిఓలకు ఆదేశం



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, మే 23, ప్రభాతవార్త:**
చేవెళ్ల నియోజకవర్గంలో రాజీవ్ వికాస్ పథకం పకడ్బందీగా అమలు చేయాలని, అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎంపిడిఓలను అదేశించారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపిడిఓలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రాజీవ్ వికాస్ పథకం కింద దరఖాస్తుచేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును పరిశీలించి అర్హులైనవారికి పథకం వర్తింపచేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగితే సహించేది లేదన్నారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లను 400 నుండి 600 స్క్వేర్ ఫీట్ వరకు ఇల్లును కట్టుకునేవిధంగా లబ్ధిదారులకు సూచించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేసే బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. రాజీవ్ వికాస్ పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ వికాస్ పథకం కింద అర్హులైన లబ్ధిదారును జూన్ 2న ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు, శంకర్‌పల్లి ఎంపిడిఓ వెంకటయ్య, మొయినాబాద్ ఎంపిడిఓ సంధ్య, నవాబ్‌పేట్ ఎంపిడిఓ ఆనురాధ, షాబాద్ ఎంపిడిఓ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు

-జాబ్ మేళాను విజయవంతం చేయాలి
-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



జాబ్ మేళాకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, మే 23, ప్రభాతవార్త:**
నిరుద్యోగ యువతకు ఉత్తమ భవిష్యత్తు అందించడమే లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ముందుగా ఈ నెల 29న తాండూరులో నిర్వహించే మెగా జాబ్ మేళాకు సంబందించి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఉత్తమ భవిష్యత్తు అందించేందకు తాండూరులో నిర్వహించే మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల29న తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఆండ్ మార్కెటింగ్ మిషన్(ఈజీఎంఎం) ఆద్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో వివిద రంగాలకు సంబందించి 50 ప్రైవేట్ కంపెనీలలో సుమారు 10వేల ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పదో తరగతితో పాటు పీజీ బిటెక్ చదివిన నిరుద్యోగులు విద్యార్హత సర్టిఫికేట్లతో ఉద్యోగ మేళాకు హాజరుకావాలని సూచించారు. గతంలో పరిగిలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న 3వేల మంది నిరుద్యోగులకు బిఎంఆర్ కోచింగ్ సెంటర్ ద్వార ఉత్తమ ఫ్యాకల్టీతో 100రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిని గుర్తు చేశారు. గత రెండు నెలల క్రితం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఫాక్స్ కాన్ కంపెనీ సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 29న నిర్వహించే జాబ్ మేళాకు నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగ యువతి, యువకులు వచ్చే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ఇళ్లకు బిఆర్‌ఎస్ ఎగనామం

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-ఎలికట్ట, మొగిలిగిద్ద గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



మొగిలిగిద్దలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మే 23, ప్రభాతవార్త:**
నిరుపేదలు పక్కా ఇళ్ల కోసం పరితపిస్తుంటే బిఆర్‌ఎస్ ప్రభుత్వం గతపదేళ్లు ప్రజలకు పంగనామాలు పెట్టిందని, కాంగ్రెస్ వచ్చాకే ఇందిరమ్మ గృహాల నిర్మాణంకోసం పేదలు తహతహలాడుతు న్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎలికట్ట, మొగిలిగిద్ద గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మొగిలిగిద్దలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు గ్రామంలో పర్యటించే సమయంలో జయమ్మ, వెంకటయ్యల ఇంటి పరిస్థితి చూసి ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తానని భరోసా ఇచ్చానని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మొగిలిగిద్దలో జయమ్మకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు ముగ్గుపోసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ఇటీవల గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో కోట్లరూపాయలు వెచ్చించి విద్యాభివృద్ధికి, గ్రామం లో మౌలికసదుపాయాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టినట్లు గుర్తుచేశారు. గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధిచేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభు త్వానిదేనని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడివో బన్సీ లాల్, కార్యదర్శి తేజస్విని, మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజుగౌడ్ మండలపార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి,బెంది మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపటిసిలు శ్రీశైలం, శ్యాంసుందర్, శివలింగం, నారం పెంటారెడ్డి, కావలి శ్రీశైలం, గున్న శివలింగంయాదవ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దుల మల్లయ్య, అంబటి రాజు, నాగిసాయిలు, రాయికల్ సురేందర్, హాజీ, గిరి, పాషా, ర్యాకల వెంకటేష్, డీలర్ మల్లేష్, సుదర్శన్‌కుమార్, మధుకర్‌గౌడ్, అశోక్, బండి మాణిక్యం, నరసింహ్మారెడ్డి, మహిళా సంఘంఅధ్యక్షురాలు వడ్ల సుమిత్ర పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు కోసం లైబ్రరీ ఏర్పాటు

-దేశాన్ని మార్చాలంటే నేటి యువత ముందుండాలి
-ఆహ్లాదకరమైన వాతావరణంలో పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి
-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**దౌల్తాబాద్, మే 23, ప్రభాతవార్త:**
దేశాన్ని మార్చాలంటే నేటి యువత ముందుండాలని, సమాజంలో మార్పుకోసం మన లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలకేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నేటి యువత దేశాన్ని మార్చాలంటే ముందుకు రావాలని, బిల్డింగ్ రూపురేఖలు మార్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో పుస్తకాలు చదవడంకోసం గ్రంథాలయం ప్రారంభించడంతోపాటు పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభకై సహకారాన్ని అందించడంలో గ్రంథాలయసంస్థలు ముందుంటాయని అన్నారు. పెద్దలకు, పిల్లలకు ఉపయోగపడేవిధంగా మన లైబ్రరీ ఏర్పాటుచేయడంజరిగిందని, చిన్నపిల్లలకు సైన్స్, యూత్ గురించి ప్రొజెక్టర్ కూడా పెట్టారని యూత్ వచ్చి పరీక్షలకు ప్రిపేర్ అవడం గురించి బుక్ సెక్షన్ పెట్టడం జరిగిందని, చిన్నప్పటినుండి లైబ్రరీకిపోయి చదవడం ఇష్టం అని, తమ తాత గారికి లైబ్రరీ అంటే చాలా ఇష్టమని ఒక చిన్నగదిలో లైబ్రరీ పెట్టడం జరిగిందని కలెక్టర్ అన్నారు. సమాజంలో మార్పుకోసం దౌల్తాబాద్‌లో మన లైబ్రరీ ఏర్పాటు చేశామని, వచ్చే జనరేషన్‌కి దారి చూపుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అంటూ ఉంటారని, యూత్‌కి స్టేడియంతో పాటు డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకుపోతున్నామని అందరి సహకారం చాలా ముఖ్యమని అన్నారు. ఇక్కడ ఒక బోర్డు వ్రాసి ఉంది. ఈలైబ్రరీ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన దారి అని, అందరిని ముందుకు నడిపిస్తుందని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలలో కూడా చిన్నచిన్న గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, గ్రంథాలయ డిప్యూటీ సెక్రటరీ పి.సురేష్‌బాబు, నారాయణపేటజిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్, కడా స్పెషల్ అధికారి వెంకట్ రెడ్డి, శివాని, భారత్ డెకో టీం మహావీన్, పవన్, గణేష్, ఎంపిడిఓ శ్రీనివాస్, అధికారులు, మండల నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## కల్వకుర్తికి 8 సబ్‌స్టేషన్లు మంజూరు

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, మే 16, ప్రభాతవార్త:**
నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కల్వకుర్తి నియోజకవర్గంకు ప్రభుత్వం 8కొత్త సబ్‌స్టేషన్లు మంజూరు చేసిందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. వ్యవసాయం, కరెంటు, ఇతర రంగాల్లో కరెంటు వినియోగం విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో కరెంటు ఇబ్బందులుతలెత్తకుండా 12సబ్‌స్టేషన్ల ప్రతిపాదనలతో ప్రభుత్వం దృష్టికితీసుకెళ్ళగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే 8సబ్‌స్టేషన్లు మంజూరుచేసిందని ఆయన వివరించారు. టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఠాకూర్ బాలాజీసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మాతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా ముదిరాజ్ కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం పట్టణంలోని మానసగార్డెన్స్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గానికి 8సబ్‌స్టేషన్‌లు మంజూరు చేయడంపట్ల డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. ఒక్కో సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.7-8 కోట్లు వ్యయం అవుతుందని, నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ నూతన సబ్‌స్టేషన్లను నిర్మిస్తామని తెలిపారు. సబ్‌స్టేషన్‌లతోపాటు త్వరలోనే కొత్తగా ట్రాన్స్‌ఫారంలు మంజూరవుతాయమని ఆయన వివరించారు. ఈనెల 26న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తలకొండపల్లి మండలంలో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. మాడ్గుల మండలం నాగిళ్ళ వరకు కెఎల్ఐ పనులు పూర్తి అయ్యాయని, వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ నాటికి చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. దీంతో 34వేల ఎకరాలు సాగులోకి వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిర సౌరగిరి జలవికాసం పథకం పోడుభూము రైతులకు వరం లాంటిందని ప్రశంసించారు. ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో అనర్హులుంటే శాంక్షన్‌ను రద్దుచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటుతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన ఉంచుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**అధికార పార్టీలో విభేదాలు లేవు..**
కల్వకుర్తి నియోజకవర్గంలోని అధికార కాంగ్రెస్‌పార్టీలో నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అందరం సమష్టిగా కలిసి పనిచేస్తున్నామని, కొన్నిమీడియాలు వాస్తవాలు తెలుసుకోకుండా అసంబద్ధమైన,అసత్యప్రచారాలకు ఒడిగడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని జాతీయస్థాయి నాయకుడితో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, కల్పితవార్తలు సృష్టించే ముందు వాస్తవాలను తెలుసుకుని ప్రచురిస్తే ప్రజలు విశ్వసిస్తారని ఆయన హితవు పలికారు.

**డిప్యూటీ సిఎం సభను విజయవంతం చేయండి..**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో 200కోట్లనిధులతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈనెల 26న చేపడుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మంజూరైన 8కొత్త సబ్‌స్టేషన్‌లకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం 10వేలమందితో నిర్వహించే సభలో డిప్యూటీ సిఎం పాల్గొంటారని తెలిపారు. రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తెల్గమళ్ళ జగన్, దోకూరి ప్రభాకర్, బిచ్యనాయక్, మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, వస్పుల మానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మెకానిక్‌బాబా, ఫరీద్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అప్పం శ్రీను, ఎండి ఖాదర్, దశరథం, కృష్ణానాయక్ తదితరులు ఉన్నారు.

## ఏకోపాధ్యాయ స్కూల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యం నెరవేరేనా..




దుప్పర్లలో ఏకోపాధ్యాయ పాఠశాల

**బొంరాస్‌పేట్, మే 23, ప్రభాతవార్త:**
2026-27 సంవత్సరంనాటికి బలమైన విద్యాపునాదిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 2020లో ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమం చేపట్టింది. కాని మండలపరిధిలోని ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యం నెరవేరే ఆనవాళ్లు కనిపించడం లేదని ఆపాఠశాల పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండల పరిధిలో మొత్తం 51పాఠశాలలుండగా అందులో ప్రాథమిక పాఠశాలలు35, ప్రాథమికోన్నత పాఠశాలలు11, జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలు4 ఉన్నాయి. అందులో 14ప్రాథమిక, 1ప్రాథమికోన్నత ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. అవి బోడబండతండా, బుర్రితండా, దళితవాడ, గాజులకుంటతండా గుబ్బడితండా, మైసమ్మగడ్డతండా టేకులగడ్డ తండా, కట్టుకాల్వ, పుర్యానాయక్‌తండా, మేడిచెట్టుతండా, దరికిందితండా, లోతుకుంటతండా, రాంనాయక్‌తండా, దుప్పర్ల ప్రాథమికపాఠశాలలు కాగా మదనపల్లి ప్రాథమికోన్నతపాఠశాల. ఈ పాఠశాలల్లో ప్రభుత్వం చేపట్టిన ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యం నెరవేరాలంటే అవసరమైన ఉపాధ్యాయుల నియామకం ప్రభుత్వం చేపట్టాలి. కాని ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయుల ను నియమించింది. దీంతో ఆయాపాఠశాలల్లో ఐదు తరగతులకుగా ను ఒక్కడే ఉపాధ్యాయుడు ఉండడంతో ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యం నెరవేరే అవకాశం లేదు. దీంతో తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలలబాట పడుతున్నారు. అలాకాకుండా ప్రభుత్వం విద్యాశాఖ నిబంధనలమేరకు తరగతికి ఒకరు చొప్పున ఉపాధ్యాయులను నియమించే ప్రక్రియ చేపడితే ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమ లక్ష్యం పూర్తిగా నెరవేరే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయా పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏకోపాధ్యాయ పాఠశాలపరిధిలోని విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల బాటపట్టకముందే ఆయా పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయుల నియామకం చేపట్టి ప్రభుత్వలక్ష్యం నెరవేరేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పెట్రోల్ బంకుల్లో నిబంధనలు తూచ్..

-పెట్రోల్ బంకుల్లో నిబంధనలు లేవ్
-ఇబ్బంది పడుతున్న వాహనదారులు
-పట్టించుకోని అధికారులు

**ధారూరు, మే 23, ప్రభాతవార్త:**
పెట్రోల్ బంకుల్లో యజమా నులు నిబంధనల ు గాలికొదిలేశారు. బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోజురోజుకు పెట్రల్, డీజిల్ ధరలు పెరుగుతున్నా,. పెట్రోల్ బంకుల్లో వసతులు మాత్రం మెరుగుపడడం లేదు. వివిధ రకాల పన్నుల పేరిట ట్యాక్స్ వసూలు చేస్తున్న ప్రభుత్వాలు, బంకుల్లో వినియోగదారుల సౌకర్యాలపై దృష్టి సారించడం లేదు. భద్రతా ప్రమాణాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. కొన్ని బంకుల్లో కనీసం తాగునీటి సౌకర్యం కూడా ఉండటం లేదు.

**పనిచేయని గాలి యంత్రాలు..**
ధారూర్‌మండలంలోని కెరెల్లిగ్రామ శివారులో, హరిదాసుపల్లి గేట్‌వద్ద, ధారూర్‌గ్రామ శివారులో, ధారూర్‌మండలకేంద్రంలో మొత్తం 5పెట్రోల్ బంకులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో గాలినింపే యంత్రాలు ఉండాలి. కోరిన ప్రతి వినియోగదారునికి ఉచితంగా గాలినింపాలి. అయితే బంకు నిర్వాహకులు ఖర్చుతో కూడుకున్న పనిగా భావించి వాటిని ఏర్పాటు చేయడంలేదు. కొన్నిచోట్ల ఏర్పాటు చేసినా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం లేదు.

**డిజిటల్ లావాదేవీలు అంగీకరించని బంకు నిర్వాహకులు..**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ లావాదేవీల ు ప్రోత్సహించేలా అన్ని పెట్రోల్ బంకుల్లో స్వైప్ (పిఓఎస్) మిషన్ల ు ఉపయోగించాలని స్పష్టం చేశాయి. కాని పెట్రోల్ బంకులలో ఎవరైనా ఎటిఎం కార్డు లావాదేవీలు అసలే అంగీకరించట్లేదు. ఏమైనా అంటే పిఓఎస్ మిషన్ చెడిపోయిందని సమాధానమిస్తున్నారు. బంకులు నిబంధనలు పాటించకపోయినా సంబంధిత శాఖలు స్పందించడంలేదు. పౌరసరఫరాలశాఖ, రెవెన్యూశాఖ, టాస్క్‌ఫోర్సు బృందం బంకుల్లో తనిఖీలుచేపట్టి నిబంధనల ప్రకారం వినియోగదారులకు మెరుగైన వసుతులతోపాటు డిజిటల్ లావాదేవీలు అందుబాటులోకి తేవాలని వినియోగదారులు కోరుతున్నారు.



బహుజన్ పెట్రోల్ బంకులో పనిచేయని గాలియంత్రాలు

## ఇల్లులేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే




యాచారంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**యాచారం, మే 23, ప్రభాతవార్త:**
ఇల్లులేని నిరుపేదలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి తీరుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం యాచారం మండలకేంద్రంలోని రైతువేదికభవనంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఎంపిడివో శైలజ, మండల ప్రత్యేకాధికారి మాధవరావు, హౌసింగ్ పిడి డిసి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. యాచారం మండల పరిధిలోని 24గ్రామ పంచాయతీలనుండి హాజరై 227మంది లబ్ధిదారులు ప్రొసీడింగుల అందజేసినట్లు తెలిపారు. అధికారులు, ఇందిరమ్మ కమిటీలో నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు తప్పనిసరిగా లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు. ఏకారణాలతో అయినా లిస్టులో పేరు రాకపోయినా, త్వరలో అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, ఎంపిఓ శ్రీలత, హౌసింగ్ డిఈ సంపత్‌కుమార్, హౌసింగ్ ఎఈ రామచంద్రయ్య, నాయకులు మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీపతిగౌడ్, మాజీ సర్పంచ్ దూస రమేష్, పడకంటి శేఖర్, మాజీ ఎంపిటిసి మోటి శ్రీశైలం, నాయకులు ఎఎంసి డైరెక్టర్ మస్కు నరసింహ, వరికుప్పల సుధాకర్, సంధాని, నెర్రె శ్రీశైలం, నెర్రె భాష, ముచర్ల యాదగిరి, పాశం జగదీష్, నక్క మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వాటాల్లో తేడా.. కూలుతున్న బిఆర్‌ఎస్ పేకమేడ

-కవిత లేఖపై ఎమ్మెల్యే శంకర్ సంచలన వ్యాఖ్యలు

**షాద్‌నగర్, మే 23, ప్రభాతవార్త:**
గత పదేళ్ల పాటు అడ్డగోలుగా అవినీతి చేసి ప్రజల సొమ్ము దోచుకున్నారు.. వాటిని ప్రస్తుతం భద్రంగా దాచుకున్నారు.. ఈ సొమ్ము పంపకాలలో అన్నాచెల్లెళ్ల మధ్య వాటాలో వచ్చిన తేడాయే ఎమ్మెల్సీ కవిత లేఖకు కారణమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కవిత రాసిన లేఖలో పదేళ్ల కాలంలో దోచుకోవడమే లక్ష్యంగా ఆపార్టీ పనిచేస్తుందని సాక్షాత్తూ మాజీ ముఖ్యమంత్రి కూతురు చెప్పడంద్వారా వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఉద్యమకారులపట్ల చూపిన నిర్లక్ష్యం, పార్టీలో సీనియర్లకు జరిగిన అన్యాయం,కేవలం కొందరినిమాత్రమే కెసిఆర్ కలుస్తున్నతీరు ఇవన్నీ ఆయన అహంకారానికి నిదర్శనమని, ఇది కవిత ద్వారానే బయటకు వచ్చిందని పేర్కొన్నారు.

## కబ్జాకు యత్నించిన వారిపై కేసు నమోదు

**జిల్లెడు చౌదరిగూడ, మే 23, ప్రభాతవార్త:**
ఇతరుల భూమిపై కబ్జాకు యత్నించిన వారిపై జిల్లెడుచౌదరిగూడ పోలీసులు కేసు నమోదుచేశారు. ఎస్ఐ విజయ్ తెలిపిన వివరాలప్రకారం మండలంలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పట్టాభూమిలో అదే గ్రామానికి చెందిన పెద్దకుర్వ సురేష్, పెద్దకుర్వ నర్సింహులు అక్రమంగా భూమిలోకి వచ్చి ట్రాక్టర్ ద్వారా దున్నినారు. తమ భూమిని ట్రాక్టర్‌తో దున్ని ఆక్రమణకు పాల్పడిన సురేష్, నర్సింహులుపై చర్యలు తీసుకోవాలని లక్ష్మీనారాయణ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## ఉపాధ్యాయుడ్ని సన్మానించిన విద్యాధికారి చంద్రప్ప



మహమ్మద్ ముక్తార్ ఆహ్మద్‌ను సన్మానించిన మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి,మే 23,ప్రభాతవార్త:** కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు మహమ్మద్‌ముక్తార్ ఆహ్మద్ థాయిలాండ్‌లో జరుగుతున్న గోల్డెన్ బుద్ద ఎడ్యుకేషనల్ అవార్డ్సులో గ్లోబెల ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లండన్ తరుపున గౌరవ డాక్టరేట్ ప్రకటించిన సందర్బంగా శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి చంద్రప్ప ఆయనను సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ. కోట్‌పల్లి మండలం నుండి ముక్తార్ ఆహ్మద్ గ్రామీణ ప్రాంతాల్లో హిందికి సేవాలు అందించినందుకు గాను అవార్డు రావడం చాలా హర్షణీయమని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత ముక్తార్ ఆహ్మద్ మాట్లాడుతూ. ధారాధామ్ శిక్షణ్ సంస్థ మరియు దేవనాగరి ఉత్థాన్ ఫౌండేషన్ సంస్థలో గత 14, సంవత్సరాలుగా పని చేస్తున్నానని అందులోభాగంగాడాక్టరేట్‌దక్కడంసౌభాగ్యం ఎంతో అభివృద్ది చెందాలని వారు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి ,శేఖర్, విశ్వేశ్వర్, ముత్యంరెడ్డి, శ్రీనివాస్, అంజనేయులు, నికాత్‌ఉన్నిసా, గీత, పరమేశ్వరి, విష్ణువర్ధన్, నర్సి ములు, నరేష్, పాల్గొన్నారు,

## బిజెపి కౌన్సిల్ సభ్యుడు అచ్చిని నర్సింహ మృతి
### సంతాపం తెలిపిన ఎంపి ఈటెల రాజేందర్

**ఘట్‌కేసర్‌రూరల్, మే 23, ప్రభాత వార్త:** బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఘట్‌కేసర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అచ్చిని నర్సింహ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. బీజేపీ నాయకుడు మృతి చెందడంతో ఆపార్టీ ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నానావత్ సురేశ్ నాయక్, కొమ్మిడి మహీపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, బీజేపీ నాయకులు గొంగళ్ళ బాలేశ్, మాజీ సర్పంచ్ మాధవి, మాజీ సొసైటీ చైర్మన్ గొంగళ్ల స్వామి తదితరులు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు నర్సింహ సామాన్య కురుమ కుల కుటుంబంలో ఇస్మాయిల్ ఖాన్‌గూడలో జన్మించి జాతీయ భావాలకు ఆకర్షితులై ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లో పనిచేస్తూ బీజేపీలో చేరి మండల పార్టీ అధ్యక్షుడిగా సైతం పనిచేశాడు. పార్టీలో వివిధ హోదల్లో పనిచేస్తూ నాయకుడిగా ఎదిగాడు. ఘట్‌కేసర్ సింగిల్ విండో డైరెక్టర్గా, గ్రామ ఉప సర్పంచ్‌గా, ఎంపీటీసీగా గెలుపొంది మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేసి ప్రజలకు సేవలు అందించాడు. కొంత కాలం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. తిరిగి బీజేపీలో చేరి అందులోనే రాష్ట్ర పార్టీ కౌన్సిల్ సభ్యుడిగా పార్టీలో కొనసాగుతున్నాడు. ఇటీవల ఉన్నట్టుండి తీవ్ర అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. నర్సింహ మృతి పట్ల మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా తీవ్ర సంతాపం తెలిపారు.

## క్షయవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి
### డాక్టర్ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

**దోమ.మే23ప్రభాతవార్త.** క్షయవ్యాదిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలనిదోమ ప్రాథమిక వైద్యాదికారివిజయలక్ష్మి అన్నారు. శుక్రవారం నాడు దోమ మండల కేంద్రములోని టిబి ముక్త అభియాన్ కార్యక్రమునిర్వహించారు. ఈసందర్బముగఆమెమాట్లాడుతూ క్షయవ్యాధి, రక్తపోటు, హెచ్ఐవి, ధూమపానము, మధుమేహము, వ్యాధులపై అందరు అవగాహన కల్పించికోవాలని సూచించారు .15 రోజుల పాటుదగ్గు, దమ్ము, జ్వరముతో బాదపడే వారు వ్యాది బారిన పడిన వారు తెమడల పరిక్షలు చేసుకోవాలని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఎక్సే రే పరీక్షలు చేయడం జరుగుతుందని క్షయవ్యాది బారిన పడేవారికి ప్రతి నెలకు 1000 రూపాయలుపౌష్టిక ఆహారం కోసం బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా టిబి అదికారి రవింద్రయాదవ్, డాక్టర్ అఖిల్, పల్లె దావఖాన మెడికల అదికారి ప్రభులింగం, డిపివో హైదర్అలీ, ఎస్‌టిఎల్ నవీన్‌గౌడ్, ఎస్‌టిఎస్ గోపాల్, టిపిఎచ్‌పి రాజునాయక్, ఎఎన్ఎంలు, శవర్కలు,ు పాల్గొన్నారు.

## టిబి నిర్మూలనకు కృషిచేద్దాం
### ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్‌యాదవ్

**కొడంగల్, మే 23ప్రభాతవార్త** :క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీబీప్రోగ్రాం అఫీసర్ డాక్టర్ రవీందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గల రైతు వేదికలో అంగడిరైచూర్ ప్రోధమిక ఆరోగ్య కేంద్రం వారి అద్వర్యంలో టీబీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో టీబీ అనుమానంగా ఇతర సమస్యలతో బాధపడుతున్న 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 41మందికి తుమడ పరీక్షలతో కొడంగల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నిర్మూలించే ఒదుకు వంద రోజుల పాటు కార్యక్రమాలు కొనసాగుతా యన్నారు. 2020 సంత్సరం నుంచి ఉన్న పాత కేసుల పరిస్దితిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారితో పాటు డయాల్సిస్, షుగర్, హెచ్ఐవీ, బీపీరోగులకు సైతం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించినట్లు అంగడిరైచూర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు బుస్రాఫాతిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ సిబ్బంది రహేత్, మధుసుదన్‌రెడ్డి, లక్ష్మీభాయ్, మహేష్, అనంతలక్ష్మీలతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది పోన్ నెంబర్ల మార్పు

**ఘట్‌కేసర్, మే23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రంలో సిబ్బందికి ప్రభుత్వం అధికారికంగా పోన్‌నెంబర్లను కేటాయించిందని టిజిఎస్‌పిడిసిఎల్ ఏఈ యశ్వంత్‌కుమార్ తెలిపారు. ఘట్‌కేసర్ సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు ఏమైనా ఉంటే ఈపోన్‌నెంబర్లకు తెలియజేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యుత్ ఏఈ 8712471631, లైన్‌ఇన్‌స్పెక్టర్ 8712471643, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8712471682, ఘట్‌కేసర్ ఉపకేంద్రం 8712471653, అంకుశాపూర్ ఉపకేంద్రం 8712471655, కొండాపూర్ ఉపకేంద్రం 8712471671 నెంబర్లను అధికారికంగా కేటాయించారని సిబ్బంది ఆయా నెంబర్లలో అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని ఏఈ పేర్కొన్నారు.

## కేంద్రం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి

**శామీర్‌పేట్, మే 23, ప్రభాత వార్త:** ఆపరేషన్ కగార్‌ను వెంటనే కేంద్రప్రభుత్వం నిలిపివేసి మవోయిస్టులతో చర్చలు జరుపాలని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి. సాయిలు గౌడ్ డిమాండ్ చేశారు. శామీర్‌పేట్ మండల సీపీఐ పార్టీ నాలుగవ మహాసభలు మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీ ధర్మబిక్షం భవన్‌లోడీజీ. నరేంద్రప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. విచారణజరిపిరాజ్యాంగంకల్పించిన మానవ హక్కులను కాపాడాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా శామీర్‌పేట్ మండలపార్టీకౌన్సిల్‌నూతనకమిటీనిఎన్నుకున్నట్లు తెలిపారు. సీపీఐ నాయకులుఉమా మహేశ్, డి. జంగయ్య, నిమ్మల నర్సింహ, జె. లక్ష్మి, బాబిరాజు, వి.వెంకటచారి. ీమయ్య, రామారం మల్లయ్యపాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో టిబి రోగులకు నూట్రిషన్ కిట్ల పంపిణీ



న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త,మే23** : పూర్వం క్షయ (టీబీ) వ్యాధి అంటే ఖచ్చితంగా చనిపోతారనే భయం ఉండేదని, కానీ ఇప్పుడు టీబీ రోద్దులకు ఎలాంటిభయం అవసరం లేదని, పౌష్టికాహారం తీసుకుని మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గిపోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఖరీదైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి రోగికి ప్రతి నెల పోషకాహారం అందజేయడంతో పాటు వారి ఖాతాలో వెయ్యి రూపాయలు జమచేస్తుందని అన్నారు. కమం తప్పకుండా మందులు వాడితే ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. టీబీ అలర్ట్ ఇండియా స్వచ్ఛందసంస్థ అందజేస్తున్న ఈకిట్లను పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేసూచించారు. అనంతరం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంస్థ పంపిణీచేస్తున్నన్యూట్రిషన్ కిట్లలో మూడుకిలోలగోధుమపిండి, మూడుకిలోలబియ్యం, ఒకకిలో కందిపప్పు, కిలోపల్లీలు, అరకిలో బెల్లం ఉన్నట్లు వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరము, రాత్రిపూట చెమటల పట్టడం, బరువుతగ్గడం, ఛాతీలో నొప్పి ఉన్నట్లయితే వారికి క్షయ వ్యాధి లక్షణాలు ఉండవచ్చని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తెమడ పరీక్ష, ఎక్స్‌రే చేయించుకోవాలని, దీని వల్ల రోగం ఉందా లేదా అని నిర్ధారించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి డాక్టర్ విష్ణు, వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ జి.శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, నాయకులు చెందితిరుపతిరెడ్డి, టీబీసూపర్‌వైజర్లు రవికుమార్, షఫీ, సంధ్య, ఆరోగ్యసిబ్బంది అన్వర్, లింగం, గౌస్, ఆశాలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అవగాహన ర్యాలీ




**మేడ్చల్, మే 23. ప్రభాతవార్త** ః గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో స్వచ్ఛత కార్యక్రమంలోభాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా పర్యవరణ పరిరక్షణ, చెట్లనునాటడంవాటినిపరిరక్షణకోసం మహిళలను భాగస్వాములు చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణ మహిళల భాగస్వామంతో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడంకోసం ఈర్యాలీ నిర్వహించడం జరిగుతుందని వివరించారు. మున్సిపల్ కమిషనర్‌స్వామి, డీఈ దుర్గా ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజలు నిర్మాణాల విషయంలో నిబంధనలు పాటించాలి

**శామీర్‌పేట్, మే 23, ప్రభాత వార్త:** పట్టణ ప్రజలందరు బిల్ట్ నౌ ద్వార భవన నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకటగోపాల్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని దేవరాయంజాల్‌లోని తిరుమల కాలనీ మరియు ఎస్సీ కాలనికి మధ్యలో ఉన్న కాంపౌండ్ వాల్‌ను శుక్రవారం జేసీబీ యంత్ర సహాయంతో మున్సిపల్ సిబ్బంది తొలగించి రోడ్డు మార్గాన్ని సుగమమం చేశారు. ో టౌన్‌ప్లానింగ్ అధికారి ఎ. శ్రీధర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల అవగాహన



మంగళపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**ఆమనగల్లు, మే23, ప్రభాతవార్త:** సాగులో రైతులు అవలంభించవలసిన పద్ధతులు, విధానాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. శుక్రవారం ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన రైతు అవగాహనసదస్సు నిర్వహించారు. ప్రొఫేసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం సదస్సుకు హాజరై రైతులకు వ్యవసాయంలో అవలంభించవలసిన విధానాలను వివరించారు. అధిక దిగుబడులు రావడానికి, భూసారం కాపాడుకోవడానికి పంట మార్పిడి. సేంద్రీయ ఎరువుల వినియోగం ఎక్కువగా ఉండాలని సూచించారు. రసాయన ఎరువుల మూలంగా భసారంలో పెనుమార్పులు చోటు చేసుకుని పంట దిగుబడలను దెబ్బతీస్తుందన్నారు. బిందు, సేద్యంద్వారానీటిని ఆదాచేయవచ్చన్నారు. శాస్త్రవేత్తలు డా.టి. సుచరితా దేవి, డా. నిర్మల, ఎం స్వప్నశ్రీ, ఎంఈఓలు కేదార్ ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



ఘట్‌కేసర్‌లో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, మే 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. హనుమజ్జయంతిని పురస్కరించుకొని స్థానిక భజరంగ్‌దళ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ శ్రీప్రసన్నాంజ నేయస్వామి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. దేవస్థానం చైర్మన్ కొంతం రాంరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డిలు పాల్గొని కొబ్బరికాయ కొట్టారు. ఈసందర్బంగా భజరంగ్‌ధళ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేతలను సన్మానించారు. శ్రీసీతారాముల, లక్ష్మణుల, హనుమంతుని భారీ విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు. బ్యాడ్‌మేళాలు, యువకుల నృత్యాలు, జైహనుమాన్, జైశ్రీరామ్ అనే నామస్మరణ మధ్య యాత్ర జరిగింది. శివారెడ్డిగూడ నుంచి ప్రారంభమైన యాత్ర జాతీయరహదారి మీదుగా అంబేద్కర్‌చౌరస్తా, బస్‌టెర్మినల్, ఎదులాబాద్ రోడ్డు మీదుగా పోచమ్మ గుడి వరకు కొనసాగింది. ఈసందర్బంగా భక్తులకు పులిహోర ప్రసాదం వితరణ చేశారు. వాసవి టవర్ వద్ద అన్నదానం, భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. పట్టణంలో కాషాయపు జెండాలను కట్టి జైహనుమాన్ పాటలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు నగేశ్‌గుప్త, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, నాయకులు కొంతం నర్సింహ్మారెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, ఎదుగనిశ్రీరాములు, శశికాంత్‌రెడ్డి, పాతుకని మల్లిఖార్జున్‌రాజు, భజరంగ్‌దళ్ ఉపాధ్యక్షులు శ్రావణ్, ఉదయ్‌కిరణ్, గణుశ్‌గౌడ్, కార్యదర్శి మహేందం యాదవ్, సహాయకార్యదర్శులు నర్సింగ్‌రావు, శ్రీధర్, వెంకటేశ్, రమేశ్, ఆర్గనైజర్లు సదానందం, గాజుల కృష్ణయాదవ్, సంతోష్, విజయ్, సురేశ్, గణేశ్, నవీన్, చరణ్, కిరణ్, జనార్ధన్‌గౌడ్, శశిధర్, అరవింద్, శ్రీనివాస్, రాకేశ్, శివానంద్, అఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోర్న్ వీడియోలు చూసినా, మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, మే 23, ప్రభాతవార్త:** చైల్డ్ పోర్న్ వీడియోలు చూసినా, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి హెచ్చరించారు. ఈ విషయమై శుక్రవారం జిల్లా ఎస్పీ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం, ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన శిక్షలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోల ు చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తులపైన చెన్‌గొముల్, పరిగి పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ వీడియోలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తుందని, సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుందని తెలిపారు. సైబర్ క్రైమ్ చట్టాల ప్రకారం నిందితుల ను గుర్తించి, వారిపై తగిన కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. ప్రజలు ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా నుబాధ్యతాయుతంగా ఉప యోగించాలని, తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా మహిళా సంఘాలు కృషి చేయాలి

### -పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యదర్శి దివ్య దేవరాజన్

**కొడంగల్, మే 23ప్రభాతవార్త** :పేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు మహిళా సంఘాలు సమయ సహకారాలు అందించాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యదర్శి(సీఈఓ-సెర్ప్) దివ్య దేవరాజన్ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణా సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం-మహిళా సంఘాల పాత్ర అనే ప్రత్యేక కార్యక్రమంపై శుక్రవారం కొడంగల్ ఏరియా అభివృద్ది కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దివ్య దేవరాజన్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్బంగా అమె కొడంగల్ మండల మహిళా సమాఖ్య, వికారాబాద్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ ఐక్య సంఘాల అద్వర్యంలో సీఆర్పీల సహకారంతో అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించాలని, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకు రావడానికి కావల్సి నసహాయ సహకారాలు అందించాలని, ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఎలాంటి పైరవీలకు, అవకతవకలకు తావులేకుండా నిజమైన పేదలకున్యాయంజరిగేలా ఈ కార్యక్రమాన్నిగ్రామ ఐక్య సంఘాలు, మండల మహిళా సమాఖ్య వారు చేపట్టాలని సూచించారు. అనంతరం దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్ అద్వర్య ంలో జిల్లాలోని అన్ని ముఖ్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమ్మిళిత జీవనోపాదుల కార్యక్రమం గురించి వివరించారు. అందులో ఎంపిక చేయబడే అత్యంత నిరుపేద కుటుంబాలకు ఆయా శాఖల నుంచి సంపూర్ణ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖ అధికారులు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక ్టర్ ప్రతీక్ జైన్. సబ్ కలెక్టర్ ఉమా శంకర్, అడిషనల్ కలెక్టర్ సుధీర్, జిల్లా మహిళా సమాఖ ్య అధ్యక్షులు జానకీ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు అంజమ్మ, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్, సెర్ప్ ఈఓఓ రజిత, టీజీఐఎల్‌పి స్టేట్ ప్రోగ్రాం కోఆర్డీనేటర్ జయరాం, రవీందర్‌రావు, సెర్ప్ డీపీఎం రామ్మూర్తి, శ్రీనివాస్, ఆర్ఎం ఉదయ కుమారి, టీజీఐఎల్‌పి జిల్లా కోఆర్డీనేటర్ గోనె రవి, మండల కోఆర్డీనేటర్ భూపతి తదితరులు పాల్గొన్నారు.ఎ



సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ సెర్ప్ దివ్య దేవరాజన్

## వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



వెంకటేశ్వర స్వామి కళ్యాణ ము లో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి మే 23,ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో శుక్రవారం నాడు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికల్యాణోత్స వంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి దీవెనలు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతోమెలగాలని ఈసందర్భంగా ఆయన కోరారు. కళ్యాణో త్సవానికి హాజరైన వారికిశాలువాతోఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ మెంబర్ ఠాగూర్‌బాలాజీసింగ్, అమంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌యాట గీతనరసింహ, కాంగ్రెస్‌పార్టీమండలఅధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, సింగల్‌విండో చైర్మన్‌గట్ల కేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రంగారెడ్డి, తదితరులున్నారు

## కందిలో నూతన రకం ఎంచుకోవాలి
### ప్రధాన శాస్త్రవేత్త డా,సుధారాణి



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**పెద్దేముల్, మే23, ప్రభాతవార్త:** కందిలో నూతన తాండూరు 59 లాంటి నూతన రకాన్ని ఎంచుకోవాలని ప్రధాన శాస్త్రవేత్త డా, సుధారాణి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా, సుధారాణి మాట్లాడుతూవర్షాధార పంటల్లో అంతర పంటలు సాగుచేసుకోవాలని అన్నారు. కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య మాట్లాడుతూ రసాయన ఎరువులను తగ్గించిసేంద్రియ ఏరువులను వాడాలని అన్నారు. ప్రధాన శాస్త్రవేత్త పరిమళ మాట్లాడుతూ రసాయనాలు అధికంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందనిఅలాగే పురుగుల మందుల వల్ల మిత్ర పురుగులు, వానపాములు వంటి జీవులు నశించిపోతున్నాయని అన్నారు. విత్తనాలు ఎరువులు, కొనుగోలు సమయంలోరసీదులు తీసుకోని భద్రపరుచుకొవాలని అన్నారు. డా. శేఖర్ మాట్లాడుతూ భూసారాన్ని పరిక్షించడం కోసం మట్టి పరిక్షలు చేసి ఫలితాల ఆధారంగా మాత్రమేఎరువులను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్, రుద్రారం అభ్యుదయ రైతు నారాయణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ కామేశ్వరీ బ్రహ్మోత్సవాలు
### -పూర్ణా హుతి..కళ్యాణం

**ఘట్‌కేసర్, మే 23, ప్రభాతావార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని రామగిరిపై వెలిసిన శ్రీకళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవాలయంలో 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. బ్రహ్మశ్రీ గబ్బిల కాశి కోటేశ్వరశర్మ ఆచార్య బ్రహ్మత్వంలో అర్చక స్వాములు ఈనెల 18 నుంచి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి నిత్యం పూజాది కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గురువారం చతుషష్టి కలశములతో (64) అమ్మవారికి విశేష ద్రవ్యములతో అభిషేకం, మూలమంత్రహోమం, హనుమత్ జయంతి సందర్బంగా శ్రీఆంజనేయస్వామికి అభిషేకం, ఆకుపూజ, మన్యసూక్తహోమం, శాంతికళా హోమం, శ్రీఉమా రామలింగేశ్వరస్వామికి శాంతికళ్యాణం, మహాపూర్ణాహుతి, ధ్వజా అవరోహణం, అవభృధము, మహాదాశీర్వచనం, హరతిలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించి అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## విద్యాప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి: డిఈవో

**శామీర్‌పేట్, మే23, ప్రభాతవార్త:** పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగు పర్చడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయకుమారి అన్నారు. శామీర్‌పేట్ మండలం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా విద్యాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించి మాట్లాడుతూ శిక్షణా ద్వారా నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు పాఠశాలలో అమలు చేయాలని అన్నారు. ఎంఈవో. ఆర్. కమలాకర్, రిసోర్స్ పర్సన్ వై. రాజు, ఉపాధ్యాయులు శశికుమార్, డి. పుష్పలత, శ్వేత, హరిశంకర్, శివ నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరెంట్ బంద్

**మేడ్చల్, మే23. ప్రభాతవార్త** ః గుండ్లపోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు కరంట్ సరఫరా ఉండదని గుండ్లపోచంపల్లి విద్యుత్ ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని దూళ్లపల్లి, గుండ్లపోచంపల్లి ఫీడర్ ఏరియాలో కరంట్ వైర్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగిస్తుందున కరంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. గుండ్లపోచంపల్లి ఫీడర్ పరిదిలోని దూళ్లపల్లి రోడ్, గుండ్లపోచంపల్లి గ్రామం, ఇంటిగ్రిటీ హోమ్స్ ఏరియాలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు, అదే విదంగా దూళ్లపల్లి ఫీడర్‌లోని డీఆర్ఎస్ స్కూల్ ప్రాంతంలో నేడుఉదయం3గంటలనుండి5గంటల వరకు ఉండదని ఏర్కొన్నాడు. ఈఅంతరాయానికి వినియోగదారులు సహకరించగలని కోరారు.

### ఎమ్మెల్యేను కలుసుకున్న ఎసిపి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే23** :షాద్‌నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బదిలీపైవచ్చిన ఎస్. లక్ష్మీ నారాయణ శుక్రవారం స్థానికఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి తనను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎల్ల ప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈప్రాంతంలో ప్రజలకు ఎప్పడు ఏ అవ సరం ఏర్పడినా పోలీసుశాఖతరపున సత్వరసేవలు అందజేయాలని సూ చించారు. ప్రజలమనోభావాలకు అనుగుణంగా వారిని ఆపద సమయంలో ఆదుకునేవిధంగా సేవలు అందించాలని ఎసిపికి సూచించారు.

### నాణ్యమైన, సాంకేతికతగల విద్య బోధించాలి

నందిగామ, మే 23, ప్రభాతవార్త:మారుతున్న కాలానికి అనుగుణంగా సంప్రదాయ పాఠ్యాంశాలకు సాంకేతి కతను జోడించినట్లయితే ప్రస్తుత పోటీ ప్రపంచంలో జాతీయ, అంతర్జాతీయ పరీక్షల్లో రాణిస్తారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంచేశారు. నంది గామ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండలస్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన, సాంకేతికతతో కూడిన విద్యను అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. మండలంలోని సల్వేంద్రగూడ, శ్రీనివాసులుగూడ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, ఏఈతో మాట్లాడి ఆ పాఠశాలలో మరమ్మతులు చేయిస్తామన్నారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పిఆర్టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పెద్దమారు రాఘవేందర్, మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, ఖలీమ్, రిసోర్స్ పర్సన్ కార్యా నాయక్, గణేష్, సరిత, బాలకృష్ణ, సబితా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప

## కార్మికులను దగా చేయడమే బిఎంఎస్, సిఐటియు లక్ష్యం : శంకరప్ప

**సదాశివపేట, మే 23, ప్రభాతవార్త:** ఎంఆర్ఎఫ్ కార్మికులను దగా చేయడమే బిఎంఎస్, సిఐటియు లక్ష్యమని ఏఐటీయుసీ మండల కార్యదర్శి శంకరప్ప ఆరోపించారు. శుక్రవారం ఏఐటీయుసి కార్యాలయంలో ఈ నెల 28న ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ కార్మిక సంఘం ఎన్నికలను శంకరప్ప మాట్లాడుతూ ఎన్నికలను పురస్కరించుకుని బిఎంఎస్, సిఐటియు నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్, సిఐటియు చేసింది శూన్యమన్నారు. కర్మాగారంలో జరిగే ఎన్నికల్లో కేపిఎస్ యూనియన్ అధ్యక్షులు కొత్తగొల్ల చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు సూచించారు. ఏఐటీయుసి మద్దతుతో కార్మిక పోరాట సమితి యూనియన్ అధికారంలోకి వస్తేనే ఎంఆర్ఎఫ్ కార్మికుల హక్కులకై పోరాడి కంపెనీ యాజమాన్యం మెడలు వంచి కార్మికుల హక్కులను సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తాజుద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించండి : కార్పొరేటర్



జోనల్ కమిషనర్ హేమంత్‌ను కలిసి సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 23, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్‌కు కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి వినతి చేశారు. శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్‌ను డెప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఈఈ శంకర్, సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌తో కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రీన్‌వేస్ట్ వ్యర్థాలు లిఫ్టింగ్ చేయడం లేదని, డివిజన్‌లో బాబ్కాట్ కొరత ఉందని వివరించామన్నారు. మాక్స్ సొసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలంలో రోడ్డుకు ఇరువైపుల చెత్తచెదారరం పురుపోయి దుర్గందంగా మారిందని, శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో గతంలో శుభ్రం చేయించినా ఫలితం లేకుండా పోయిందని వివరించామన్నారు. బెల్ యాజమాన్యంతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూడాలని పేర్కొన్నామన్నారు. చైన్ లింక్ మేష్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూనాలని సూచించామన్నారు. ఎల్ఐజి కాలనీ, అన్నమయ్య ఎన్‌క్లేవ్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి 80లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరినామన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ హేమంత్ హామి చేశారని కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు.

## ముందస్తు అరెస్టులు సరికాదు : గణపతి



మాట్లాడుతున్న కెవిపిఎస్ సహాయ కార్యదర్శి గణపతి

**నాగల్‌గిద్ద, మే 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డి జహీరాబాద్ పర్యటనను పురస్కరించుకుని తమను ముందస్తుగా అరెస్టు చేయడం తగదని కెవిపిఎస్ సహాయ కార్యదర్శి గణపతి అన్నారు. శుక్రవారం నాగల్‌గిద్దలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని, వెంటన అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్టు



మల్గి మాజీ సర్పంచ్‌ను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

**న్యాల్‌కల్, మే 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జహీరాబాద్ పర్యటనను పురస్కరించుకుని మండల పరిధిలోని మల్గి గ్రామ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివరాజ్, కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డిలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు.

## కొనసాగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**సిర్గాపూర్, మే 23, ప్రభాతవార్త:** మండల కేంద్రలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు నాలుగు రోజులుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం కొనసాగిన శిక్షణ తరగతులను ఎంఈఓ నాగారం శ్రీనివాస్ సందర్శించి ఉపాధ్యాయులకు పల సూచనలు చేశారు. విద్యాపోకడలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయుటకు శిక్షణ ఎంతో అవసరమన్నారు. విద్యాశాఖ అమలు చేయాలన్న ఫలాలు విద్యార్థులకు అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఆర్‌పిలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## అంబులెన్స్ తనిఖీ

**కొండపాక, మే 22, ప్రభాతవార్త :** 108 అంబులెన్స్ వాహనాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ హరిరామకృష్ణ శుక్రవారం దుద్దెడలో వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ టెక్నిషియన్ మహేందర్‌ను వాహనంలోని మందులు, పరికరాలను పరిశీలించి వాటిని బాధితులకు ఎలాంటి సమయంలో ఉపయోగిస్తారని అడిగి తెలుసుకున్నారు. ఏవైన సంఘటనలు జరిగినపుడు బాధితులకు ప్రాథమిక చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించేయకూడదని సూచించారు. అంబులెన్స్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో మెడికల్ టెక్నిషియన్ మహేందర్, శ్రీనివాస్, పైలట్‌లు రమేష్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్

# చెరువులు, కుంటల్లోకి వ్యర్థ జలాలు

**కలుషితమవుతున్న నీరు... అనారోగ్యాలబారిన ప్రజలు... మృత్యువాత పడుతున్న మూగజీవాలు... పట్టించుకోని అధికారులు**

**గుమ్మడిదల మే 22 (ప్రభాతవార్త) :** కాలుష్య రసాయన పరిశ్రమలు విడుదలచేసే వ్యర్థ జలాలపై ఎన్నో గ్రామాలు పోరాడిన ఫలితం శూన్యంగానే ఉంది. రసాయన వ్యర్థజలాలు వదలొద్దంటూ ఎన్నో సార్లు కంపెనీ ఎదుట బైటాయించి సమ్మె నిర్వహించినా యాజమాన్యాల తీరు మారటంలేదు. చిన్నపాటి వర్షానికి చినుకుమాటున కాలుష్య వ్యర్థ జలాలు బహిరంగంగా వదులుతూ స్థానిక భూగర్భ జలాలను కాలుష్యం చేస్తూ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. పరిశ్రమలో ఘన పదార్థాలను బహిరంగంగా నిలువ ఉంచడం వల్ల వర్షం నీటిలో అది కలిసి ఎర్రటి ద్రవరూపంగా బయటికి రావడం ఇదేఅదునుగా కాలుష్య వర్థ జలాలను పైపులతో బయటకి వదలడం నిత్యం ఇక్కడ జరిగేతంతే. స్థానికంగా గ్రామాలలో ఉన్న చెరువులు కుంటలో కలుషితమై పూర్తిగా వాననీటిని వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయింది. కాలుష్యం అయిన జలాలను మూగజీవాలు తాగడంతో గతంలో ఎన్నో జీవులను పొట్టన పెట్టుకున్న పాపం ఈ స్థానిక వ్యర్థ జలాలు వదిలే పరిశ్రమలదే. చనిపోయిన మూగజీవాలకు వెలకడుతూ చేతులెత్తేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. బొంతపల్లి పారిశ్రామిక వాడలో 50కి పైగా పరిశ్రమలు ఉన్నాయి.



దోమడుగులో నల్లకుంట పూర్తిగా ఎర్రగా మారిన దృశ్యం

**తూతూ మంత్రంగా శాంపిళ్ల సేకరణ...**

దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల, గ్రామాల్లోని కాలుష్య విడుదల వల్ల నష్టపోతున్న రైతులు పలుమార్లు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు విన్నవించుకున్నా తూతూ మంత్రంగా శాంపుళ్లను సేకరించి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతులు తిరిగి అధికారులతో శాంపుల్ సేకరించారుకదా వాటి వివరాలు తెలపండి అని అడిగితే పైనుండి రిపోర్టింగ్‌కి రాలేదు అని పొంతనలేని సమాధానం చెప్పుతూ మాట దాట వేస్తున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పలు చెరువులలో కాలుష్య వ్యర్థ జలాలు వదలడంవల్ల మూగజీవాలు ఆ నీటిని తాగడంతో తీవ్ర ఇబ్బందులు ఏరుదువుతున్నాయని అలాగే వాటి మనుగడ కోల్పోయే విధంగా ఉందని స్థానిక పాడి పరిశ్రమల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కళ్లు తెరచి వ్యర్థ జలాలు వదిలే పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**వాయు కాలుష్యంతో ఇబ్బందుల్లో ప్రజలు...**

కొన్ని సందర్భాలలో పరిశ్రమల నుంచి ఇష్టారీతిగా వాయు కాలుష్యం వదులుతూ స్థానిక ప్రజలకు ముప్పు తిప్పలు పెడుతున్నారు. వృద్ధులకి, పసిపిల్లలకి శ్వాస అందక హాస్పటల్లో లక్షల ఖర్చు పెట్టుకోవడం జరుగుతుంది. వృద్ధులైతే ఘాటైన వాసనకు తట్టుకోలేక మరణాలు సంభవించాయి.

**ఆడపిల్లలకు గర్భశోకం: పుట్ట నర్సింగరావు**

20 సంవత్సరాల నుంచి పరిశ్రమనుండి వాయు కాలుష్యం, జల కాలుష్యం ఎక్కువై స్థానికంగా ఉన్న ఆడవారికి గర్భస్రావం కావడం శిశువులు అంగ వైకల్యంతో పుట్టడం, స్థానికంగా జీవంచలేక తాతల ముత్తాతల నుంచి జీవించిన చోటును వదిలి వేరే చోటుకు వెళ్లి స్థిరపడడం జరుగుతుందన్నారు. బొంతపల్లి, గుమ్మడిదల, దోమడుగు, పారిశ్రామిక వాడలో పర్యావరణాన్ని పాడుచేస్తున్న పరిశ్రమలను అధికారులు గుర్తించి కఠిన చర్యలు తీసుకొని వీలైతే పరిశ్రమను బంద్ చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఈవో శ్రీనివాస్‌రెడ్డి

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### సిద్దిపేట డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కోహెడ, మే 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణలో భాగంగా నాల్గో రోజు శుక్రవారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణ నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయ శిక్షణనను తెలుగు, ఇంగ్లీష్, గణితం,పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ లతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలంటే విద్యార్థు లకు, తల్లిదండ్రులకు, ప్రజలకు నమ్మకం కలిగేలా బోధన కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి భాస్కర్, ఎంఈవో ఆర్. పద్మయ్య, రిసోర్స్ పర్సన్‌లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

**కొండపాక, మే 22, ప్రభాతవార్త :** అధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ది చెందుతున్నట్లుగా విద్యార్థుల్లోనూ వారి నైపుణ్యాన్ని పెంపొందించేలా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన కొనసాగించాలని ఉపాధ్యాయుల శిక్షణ జిల్లా పరిశీలకుల పివి సత్యకుమార్, బాలా భాస్కర్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజెయాలని, ఈ సంవత్సరంలో ప్రభుత్వం పలు కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని తెలిపారు. పాఠశాలల్లో ఎఐ డిజిటల్ ఎ ఐ బోధన అందిస్తుందన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం అలవాడేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. సృజనాత్మకతను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య, రిసోర్స్ పర్సన్‌లు, శ్రీనివాస్, రాంప్రసాద్, రాంచంద్రం, అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పరిశీలకులు



ఆగిపోయిన 161-బి రోడ్డు పనులతో ఆగిపోయిన వాహనాల దృశ్యం

## ఆగిన రోడ్డు పనులు..ముందుకు సాగని వాహనాలు

### -ఇబ్బందులుపడుతున్న వాహనదారులు

**మనూర్, మే 23, ప్రభాతవార్త:** నిజాంపేట్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు కొనసాగుతున్న 161-బి రోడ్డు పనులు నిర్వహణలో జాప్యం కొనసాగుతుండటంతో ప్రయాణికులు పరేషాన్ అవుతున్నారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్ వద్ద రోడ్డుపై నీరు నిలవడంతో అటుగా ప్రయాణించే అవకాశం లేక ప్రయాణీకులు గంటల తరబడి ముందుకు ప్రయాణించేందుకు ఎదురు చూడాల్సి వచ్చింది. రోడ్డు పనులు పూర్తి కాకపోవడం, రోడ్డు పక్కన లోతైన గుంతల్లో వర్షపు నీరు నిల్వుడంతో ఎటు ప్రయాణించాలో తెలియక ప్రయాణీకులు పాట్లు పడాల్సి వస్తోంది. రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేస్తే తాము ప్రయాణించేందుకు పాట్లు పాడాల్సిన అవసరం ఉందని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని పిప్రి కటింగ్ వద్ద ప్రయాణానికి సౌకర్యంగా ఉన్న రోడ్డును ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణం గురించి తవ్వేసి వదిలేయడంతో రోడ్డు రాళ్లకుప్పలుగా మారి ప్రయాణానికి వీలులేకుండా చేశారిని మండిపడుతున్నారు. రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చిన్ననాటి మిత్రుడికి చేయూత

**కోహెడ, మే 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తీగటకుంటపల్లి గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రుడు మహమ్మద్ యూసుఫ్‌కు 2000-2021 పదో తరగతి మిత్రులు అండగా నిలిచి చేయూతనందించారు. మహమ్మద్ యూసుఫ్ కూతురు వివాహ నిమిత్తం చిన్న నాటి మిత్రులు అండగా నిలిచి రూ.31,320 ఆర్థికసహాయం అందించారు. కార్యక్రమంలో తిప్పారపు నవీన్, నిమ్మగొట్టు శ్రీనివాస్, పెరుగు నరేందర్‌రెడ్డి, బండ జగన్ యాదవ్, గాజుల రవీందర్, నక్క రమేష్, శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో కూలిన గోడ

**వర్గల్, మే 23 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం తునికిమక్త శివారులో గల శ్రీ సీతారామ స్పిన్నింగ్ మిల్లు కాంపౌండ్ వాల్ అకాల వర్షాలకు ధ్వంసం కాగా, కార్మికులకు ప్రాణాపాయం తప్పింది. స్పిన్నింగ్ మిల్లులో వందలాది మంది కార్మికులు పనిచేస్తుండగా, వర్షం ప్రారంభమవడంతో కాంపౌండ్‌వాల్ సమీపంలో నిలిచారు. అయితే వర్షం తీవ్రం కావడంతో వారు అక్కడి నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళగా అప్పుడే గోడ కూలడంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు 150 మీటర్ల గోడ ధ్వంసం కాగా ఎలాంటి ప్రమాదం జరగలేదు.



వర్షానికి కూలిపోయిన గోడ

# ముక్కిపోయి మొలకెత్తుతున్న ధాన్యం

**-బురదమయంగా కొనుగోలు కేంద్రం**
**-పట్టించుకోని అధికార యంత్రాంగం**

**చౌటకూరు, మే 23, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. యాసంగిలో ఎంతమేర ధాన్యం దిగుబడి వస్తుందో అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారు. వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షం నుంచి తేరుకునే లోపే మళ్లీ బుధవారం వానలు దంచి కొట్టడంతో ఈ పాటికే తడిసి ఉన్న ధాన్యం మొలకెత్తడం ప్రారంభం కావడంతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలోని ప్రతి గ్రామంలో సొసైటీ, ఐకెపి, డిసిఎంఎస్‌ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కేంద్రాల అధికారుల అలసత్యం మూలంగా రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో (టార్పాలిన్లు అందించకపోవడం) అన్నదాత పరిస్థితి దయనీయంగా మారింది. ధాన్యాన్ని కాంటా వేసేందుకు కేంద్రాలకు తరలిస్తే కాంటా చేసిన బస్తాలను రైస్‌మిల్లులు, ఇతర గోదాములకు రవాణా చేసేందుకు లారీలు సమయానికి రాక రోజుల తరబడి రైతులు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన దుస్తితి దాపురించింది. శివంపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో సరైన సౌకర్యాలు సమకూర్చడంలో కేంద్రం నిర్వాహకులు విఫలం అయ్యారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎండిన ధాన్యాన్ని తీసుకువస్తే కాంటా చేసే వారు దిక్కులేకుండా పోయారని అన్నదాలు ఆవేదన చెందుతున్నారు. లారీల కొరత తీవ్రంగా ఉందని, అకాల వర్షాలతో వరి ధాన్యం బస్తాలు తడిసిపోతూ ధాన్యం మొలకెత్తుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



శివంపేట్‌లో మొలకెత్తిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతులు

## కంది తహసీల్దార్‌గా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

**కంది, మే 23, ప్రభాతవార్త:** కంది మండల తహసీల్దార్‌గా ఎస్.రవికుమార్ శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. యాదగిరి భువనగిరిలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఎస్.రవికుమార్‌ను మండల తహసీల్దార్‌గా బదిలీచేయడంతో రవికుమార్ రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు తహసీల్దార్‌గా విధులు చేపట్టిన పి.ఆశాజ్యోతి సంగారెడ్డి ఆర్‌డిఓ కార్యాలయంలో డిఏఓగా బాధ్యతలు అప్పగిస్తూ బదిలీ చేశారు.

## చౌటకూరు తహసీల్దార్‌గా సంధ్య...

**చౌటకూరు, మే 23, ప్రభాతవార్త:** తహసీల్దార్‌గా ఎస్.సంధ్య గురువారం రెవెన్యూ కార్యాలయలో బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహించిన సంధ్యను అందోలు-జోగిపేట ఆర్‌డిఓ కార్యాలయంలో పర్యవేక్షులుగా బదిలీ చేశారు. చౌటకూరు తహసీల్దార్ కార్యాలయానికి కేడర్ స్ట్రెంత్ లేకపోవడంతో ఇంచార్జి తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా డీటీసీఎస్ సయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ ఇంచార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. అయితే అనుదీప్‌ను ఇంచార్జి నయబ్ తహసీల్దార్‌గా నియమించారు.

## ప్రతి ఒక్కరూ బసవేశ్వరుడి బాటలో నడవాలి



విగ్రహా విష్కరణలో గంగామాతాజీ ఆశీస్సులు అందుకుంటున్న అన్మిశెట్టి జయప్రకాశ్

**సదాశివపేట, మే 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని శుక్రవారం విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవానికి హాజరైన జగద్గురు పూజశ్రీ గంగామాతను సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్మిశెట్టి జయప్రకాశ్ మర్యాద పూర్వంకంగా కలుసుకుని ఆశీస్సులు అందుకున్నారు. ప్రతి ఒక్కరు బసవేశ్వరుడు సూచించిన బాటలో పయనించలని గంగామాతాజీ సూచించారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నర్సాపూర్ మే 23 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిఉండాలని షీటీం హెడ్‌కానిస్టేబుల్ దేవదాస్ అన్నారు. నర్సాపూర్‌లో 5 రోజులపాటు మండల స్థాయి ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ ప్రైమరీ స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షీ టీం హెడ్ కానిస్టేబుల్ దేవదాస్ హాజరు కాగా మండల విద్యాధికారి తారాసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులకు అవగాహన ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులకు సైబర్ నేరాలు జరిగితే ఎలా జాగ్రత్తగా ఉండాలో తెలియ చెప్పడానికి వీలు కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గంగమణి, శంకర్, ఎంఐసి కోఆర్డినేటర్ సుధాకర్‌గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ రూప, ఆర్‌పిలు సంతోష్ కుమార్, అప్పలనాయుడు, కళారాములు, సునీత, శ్రీనివాస్,శివకుమార్, సిఆర్ పీలు సుజాత, విశ్వకాంత్, చారి,గోపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఖజీ

## మహిళా సమాఖ్య మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీ ఎన్నుకుంటున్న దృశ్యం

**టేక్మాల్, మే 23 ప్రభాతవార్త:** మహిళా సమాఖ్య సంఘం మండల కమిటీని ఎన్నికున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన కమిటీ అధ్యక్షురాలిగా నవనీత, ప్రధాన కార్యదర్శిగా అపర్ణ, కోశాధికారిగా శ్రావణి, ఏపిఎం శకుంతల, సిసిలు శ్రీనివాస్ రెడ్డి, దుర్గయ్య, రామయ్య, స్వరూప, అకౌంటెంట్ భారతి కంప్యూటర్ ఆపరేటర్ జైపాల్ రెడ్డి వివిధ గ్రామ మహిళ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ మృతి పార్టీకి తీరని లోటు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

**చిన్నకోడూరు,మే 23, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్ముగల్ల లక్ష్మణ్ అకాల మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సిద్దిపేట నియోజక వర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన బాధిత కుటుంబీకులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఎర్ర మహేందర్, సాంబమూర్తి, ప్రశాంత్, వినోద్, రాజేష్, వంశీ, హరిబబాబు, భాస్కర్‌గౌడ్, కనకయ్య, శ్రీకాంత్, రాజు, మధు, ఎల్లయ్య, చందు తదితరుల పాల్గొన్నారు.

## గోవులను రక్షించాలి

**రామాయంపేట, మే 23, ప్రభాతవార్త :** విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి మరియు ఎమ్మార్వో గారికి తక్షణమే గోరక్షణ చేయాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవుల్ని రక్షి ంచాలని రాష్ట్రంలో గో నిషేధిత చట్టాన్ని కఠినంగా అమలు పరచాలని కోరడమైనది. అక్రమాలలో ఉన్న గో చర భూములను విముక్తి చేయాలని, గో సంరక్షణ కోసం జిల్లాలో 10 ఎకరాల భూమిని కేటాయించాలని కోరడమైనది ప్రతి దేవాలయంలో కూడా గోజాతిని సంరక్షి ంచాలని గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించడం అయినది చట్ట విరుద్ధంగా నడుస్తున్నటువంటి గోవధశాలను తక్షణమే మూసివేయాలని కోరడమైనది గోవులను జాతీయ ప్రాణంగా ప్రకటిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని అదేవిధంగా గోఆధారిత వ్యవసా యం చేస్తున్నటువంటి రైతులకు 100 సబ్సిడీ ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ పట్టణ సంయోజక్ మాణిక్, నాంపల్లి బాగయ్య,అభి, గిరి, నర్సింలు పాల్గొన్నారు.




సిఐ వెంకటరాజాగౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం